హెచ్‌సీయూ భూముల వేలం ఆపాలి

- విద్యార్థి సంఘాల నాయకుల ముందస్తు అరెస్టు
- కొల్లాపూర్ పీజీ కళాశాలలో విద్యార్థుల ఆందోళన

కొల్లాపూర్ పీజీ సెంటర్‌లో ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

అచ్చంపేటలో విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టుచేసిన పోలీసులు

వంగూరు, ఏప్రిల్ 1 : హైదరా బాద్ సెంట్రల్ యూని వర్సిటీకి సంబంధించిన భూములను ప్రభుత్వం అమ్మడాన్ని నిరసిస్తూ యూనివర్సిటీ విద్యార్థులపై పోలీసులు దాడి చేయడం సరైంది కాదని బీఆర్‌ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్ రావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హెచ్‌సీయూ భూములను బడా బాబులకు అప్పగించే ప్రయత్నం ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. పచ్చటి చెట్లతో వన్యప్రాణులు, పక్షులు, నెమళ్లతో కళకళలాడుతున్న ఆ ప్రాంతాన్ని బుల్డోజర్లు పెట్టి తొలగిస్తుంటే నెమళ్ల అర్ధనాదాలు పాలకులకు వినిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. హైదరాబాదు గుండెకాయ వంటి హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విర మించుకోవాలన్నారు.

పీజీ సెంటర్‌లో విద్యార్థుల ఆందోళన

కొల్లా పూర్, ఏప్రిల్ 1 : కొల్లాపూర్ పట్టణంలోని పీజీ సెంటర్‌లో మంగళవారం విద్యార్థి, యువజన సంఘాలు ఆందోళన చేపట్టాయి. హైదరా బాద్ పట్టణంలోని హెచ్‌సీయూ భూములను ప్రభుత్వం విక్రయిస్తోందని ఎస్‌ఎఫ్‌ఐ, బీఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ సంఘాల నాయకులు ఆరోపించారు. ప్రభుత్వం వెం టనే విద్యార్థి వ్యతిరేక విధానాలను వీడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ ఎస్‌ఎఫ్‌ఐ అధ్య క్షుడు బత్తినిరాము, బీఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్రకార్యదర్శి దాసు తదితరులు ఉన్నారు.

విద్యార్థులపై దాడి సరైందికాదు

కోడేరు ఏప్రిల్ 1 : హెచ్‌సీయూ భూములను వేలం వేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వాపసు తీసు కోవాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చలో హెచ్‌సీయూ ఇచ్చిన పిలు పుమేరకు హైదరాబాద్‌కు బయలు దేరుతున్న మండల సీపీఎం, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులను స్థానిక పోలీసులు మంగళవారం ఉదయం అరెస్టు చేశారు. అనంతరం పోలీసు వాహనంలో స్టేషన్‌కు తీసు కెళ్లారు. సాయంత్రం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టైనవారిలో శివయ్య, ఎండీ వలీ, రవి, రాముడు, రాజేశ్, మహేశ్ ఉన్నారు.

అరెస్టులకు భయపడం

కోడేరు, ఏప్రిల్ 1 : భూముల వేలం ఆపాలని విద్యార్థి సంఘాలు చేస్తున్న ఉద్యమానికి సంఘీభావం తెలు పుతున్న సీపీఎం నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నానని మండలకార్యదర్శి నర్సింహా అన్నారు.

అక్రమ అరెస్టుతో ఉద్యమాన్ని ఆపలేరు

ఉప్పునుంతల, ఏప్రిల్ 1 : అక్రమ అరెస్టుతో ఉద్యమాన్ని ఆపలేరని బీజేవైఎం మండలాధ్యక్షుడు అంజి అన్నారు. అరెస్టైన వారిలో మండలా ధ్య క్షుడు అంజిరాజు, వెంకటేశ్, సైదులు, శివ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చం పేట రూరల్, ఏప్రిల్ 1 : అక్రమంగా ప్రజా సంఘాల, విద్యార్థి, యువజన సంఘాల నేతలను అరెస్టులు చేసి ఉద్యమాలను ఆపలేదని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్, బీజేవైఎం ఉప్పునుంతల మండల అధ్య క్షుడు అంజి మంగళవారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. మంగళవారం ప్రేమ్‌కుమార్‌ను పోలీసులు అదు పులోకి తీసుకొని డిండి పోలీస్ స్టేషన్‌కు తరలించగా, అంజిని ఉప్పునుంతల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో రాజు, వెంకటేశ్, సైదులు,శివ తదితరులు ఉన్నారు.

భూముల అమ్మకం సరికాదు

బిజినేపల్లి, ఏప్రిల్ 1 : హెచ్‌సీయూ భూముల అమ్మకం నిర్ణయాన్ని వెంటనే ఉపసం హరించుకోవాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి భూపేశ్ అన్నారు. మంగళవారం సీపీఐ నాయకులను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. కార్యక్రమంలో చంద్ర మౌళితదితరులు ఉన్నారు.

ముందస్తు అరెస్టు

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 1 : హెచ్‌సీయూ భూములను వేలం వెంటనే ఆపాలని యూనివర్సిటీ విద్యార్థులు చలోహెచ్‌సీయూ పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు సీపీఎం, ప్రజాసంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టుఅ యిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసులు, రామయ్య, అశోక్ తదితరులు ఉన్నారు.

భూముల రక్షణ యువతరం బాధ్యత

భూములను కా పాడు కోవడం కోసం నిరంతరం పోరాడుతున్న విద్యార్థులపై అక్రమకేసులు ఎత్తివేయాలని గిద్ద విజయ్‌కుమార్ స్వేరోస్ రాష్ట్రనాయకుడు డిమాండ్ చేశారు. నిరంకుశ ఆలోచన దుర్మార్గమైందని ఎద్దేవా చేశారు.

కేసులను ఎత్తివేయాలి

తిమ్మాజిపేట, ఏప్రిల్ 1 : హెచ్‌సీయూలో భూములు కాపాడుకోవడం కోసం పోరాటం చేస్తున్న విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని స్వేరో నెట్వర్క్ రాష్ట్ర నాయకులు గిద్దె విజయకుమార్ మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యార్థులు ఉద్యమం చేస్తుంటే పోలీసులకు అణిచివేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

నాగర్‌కర్నూల్‌లో అరెస్టు అయిన సీపీఎం నాయకులు

అచ్చంపేట పోలీస్ స్టేషన్‌లో ఏఐఎస్‌ఎఫ్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

కోడేరులో పోలీసులు అరెస్టుచేసిన సీపీఎం, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

మానవత్వం చాటిన జిల్లా ఎస్పీ

గాయపడ్డవారిని పోలీస్ వాహనంలో దవాఖానకు తరలిస్తున్న ఎస్పీవైభవ్ రఘునాథ్

వెల్దండ, ఏప్రిల్ 1 : జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ మానవత్వం చాటాడు. 108 వాహనం ఆలస్యం కావడంతో ఆపదలో ఉన్న వ్యక్తులను తన పోలీస్ వాహనంలో కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించిన ఈ ఘటన మండలంలో చోటు చేసుకున్నది. మండలంలోని కొట్ర గేటు వద్ద హైదరాబాద్ వైపునుంచి కల్వకుర్తి వైపు వస్తున్న ఆటో అదు పుతప్పి బోల్తా పడడంతో కొంతమందికి గాయాల య్యాయి. దీంతో కల్వకుర్తివైపు నుంచి హైదరా బాద్‌వైపు వెళ్తున్న ఎస్పీ ప్రమాదఘటన చూసి వాహనం నిలిపి క్షతగాత్రులను పరి శీలించారు. , 108 వాహనం ఆలస్యం కావడంతో తన వాహనంలో క్షతగాత్రులను కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది నవీన్, సంతోష్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్‌ఎస్ నాయకుడు

చెక్కును అందజేస్తున్న వెంకటేశ్

- రూ.లక్ష16వేలు ఆర్థికసాయం అందజేత

కల్వకుర్తి, ఏప్రిల్ 1 : పట్టణంలోని అప్పా బజార్ దుకాణంలో పాటు ఎంఎస్ సొల్యూషన్ అగ్ని ప్రమాదానికి గురైన ఘటనలో ఆస్తి నష్టానికి గురైన బాధితులను మంగళవారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేశ్ పరామర్శించారు. జరి గిన ఆస్తి నష్టం గురించి బాధిత కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద విషయాన్ని స్థానిక ఆర్యవైశ్య సంఘ నాయకుల నుంచి తెలుసుకున్న వెంకటేశ్ బాధిత కుటుం బానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆర్థిక సాయంగా రూ.లక్ష 16వేల చెక్కును అందజేశారు. అదే విధంగా నిరుపేద కుటుంబాలకు చెందిన వేముల ప్రభావతి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తానని చెప్పి, ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, కార్మిక సంఘ నాయకులు సూర్యప్రకాశ్ రావు, బీఆర్‌ఎస్ పట్టణ అధ్య క్షుడు మధు, సర్పం చుల సంఘం మాజీ అధ్య క్షుడు జంగయ్య, జాగృతి జిల్లా అధ్య క్షుడు గణేశ్, బీఆర్‌ఎస్ నాయకులు రమేశ్, ఖాజా, భగత్‌సింగ్, భీమయ్య, ఆర్యవైశ్యసంఘ నాయకులు ప్రసాద్, శేఖర్, వహీద్, రాఘవేందర్, మనో హర్ పాల్గొన్నారు.

తొలగించినా విధులకు హాజరు..ఆదేశాలు బేఖాతరు

నాగర్‌క ర్నూల్ రూరల్, ఏప్రిల్ 1 : రాష్ట్రంలో వివిధ శాఖల్లో తిష్ట వేసిన రిటైర్డు ఉద్యో గులను తొలగిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బేఖాతరు చేస్తూ గ్రామీణాభివృద్ధిశాఖ పరి ధిలోని స్త్రీనిధి సంస్థలో రిటైర్డు ఉద్యోగు మంగళవారం కూడా విధులకు హాజరయ్యారు. ప్రభుత్వం వెంటనే వీరిపై చర్యలు తీసుకోవడం తోపాటు నానాటికి దిగ జారి పోతున్న సంస్థ ప్రగతిని కాపాడే దిశగా ఐఏఎస్ అధికారిని స్త్రీనిధి సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్‌గా కేటా యించాలని స్త్రీనిధి ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి నాగ పుల్ రాము, సంస్థ ఉద్యో గులు, పలు ప్రజా సంఘాలు ఒక ప్రకటనలో కోరారు. మార్చి 31 చివరి పని దినంగా జీవోనెంబరు 269 పీఆర్, ఆర్‌డీలో పేర్కొనగా ఆ తేదీ దాటిన తర్వాత కూడా సంస్థలోని రిటైర్డు ఉద్యో గులు విధులు నిర్వ హిస్తున్నారు.

మూడు ఉద్యోగాలు సాధించిన నల్లమల యువతి

శైలజను సన్మానిస్తున్న గ్రామస్తులు

అమ్రా బాద్ ఏప్రిల్ 1 : నల్లమల ప్రాంతంలోని పదరకు చెందిన మద్దెల శైలజ ఇటీవల వెలువడిన గ్రూప్ 2, 3, 4లలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినట్లు కుటుంబస భ్యులు మంగళవారం తెలిపారు. మండల కేంద్రానికి చెందిన రామనాథం, పారిజాత దంపతుల కుమార్తె శైలజ ఇంజినీరింగ్ విద్యను అభ్య సించి సివిల్స్ లక్ష్యంగా పెట్టు కొని పరీక్షలకు పట్టుదల అంకిత భావంతో చదివి ఉద్యోగాలు సాధించింది. దీంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శైలజను సన్మానించారు.

అదుపు తప్పి లారీ బోల్తా..డ్రైవర్, క్లీనర్‌కు గాయాలు

జాతీయ రహదారిపై బోల్తాపడిన లారీ

చార కొండ, ఏప్రిల్ 1 : కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారిపై అదుపుతప్పి బోల్తా పడి పడిన ఘటన మండలంలోని మంగళవారం జూపల్లి వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. కల్వకుర్తి–దేవరకొండ వైపునకు చక్కెరలోడ్‌తో వెళ్తున్న లారీ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న వ్యవసాయ పొలంలోకి దూసు కెళ్లింది. దీంతో లారీ ఇంజిన్, బాడి క్యాబిన్ వేరు వేరుగా విడిపో యాయి. డ్రైవర్ లక్ష్మీనారాయణ, క్లీనర్ ఏడుకొండల్‌కు గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరు కొని పరి శీలించారు. ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఏఎస్సై అంజయ్య తెలిపారు.

కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి

సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

బిజినేపల్లి, ఏప్రిల్ 1 : కార్మికుల డిమాండ్లను ప్ర భుత్వం అమలు చేయాల ని ఏఐటీయూసీ జిల్లా ప్ర ధాన కార్యదర్శి శివ శంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని మహదేవుని పేట, శాయిన్‌పల్లి, అల్లీపూర్, లింగసానిపల్లి గ్రా మాల్లో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ నెల 9న నాగర్‌క ర్నూల్‌లో జరగబోయే మహాస భను విజయవంతం చేయాలని కోరారు. నూతన లేబర్ కార్డులను, డెలివరీ, ప్రసూతికోసం రూ.50వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన కార్మికులకు డబుల్‌బెడ్‌రూ ములు అందించాలన్నారు. సహజ మరణం పొందిన వారికి రూ. 5లక్షలు, ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10 లక్షలు ఇ వ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, శంకర్ ఉన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం

వెల్దండ, ఏప్రిల్ 1 : ప్రజా సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలని ప్రముఖ సంఘ సేవకులు, సీనియర్ నాయకుడు పాపిశెట్టి రాము అన్నారు. మంగళవారం మం డలంలోని పెద్దాపూర్ గేటు వద్ద మాజీ ఎంపీటీసీ చక్రవర్తి గౌడ్ ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని ప్రారం భించారు.

గ్యాంగ్‌రేప్ నిందితులను కఠినంగా శిక్షించాలి

- మండల బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీను

వెల్దండ, ఏప్రిల్ 1 : ఊర్కొండపేట ఆంజ నేయస్వామి ఆలయం వద్ద జరిగిన గ్యాంగ్‌రేపు ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలని మండల బీఆర్‌ఎస్ నాయకుడు ఈదులపల్లి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. సభ్యసమాజం తలదించుకునే విధంగా మహిళపై అఘాయిత్యం చేసి మృగాల ప్రవర్తించిన నిందితులను వెంటనే అదు పులోకి తీసుకొని ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రవికుమార్, ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

ఇలాంటి ఘటన జరగడం బాధాకరం : ఎమ్మెల్యే

ఊర్కొండ, ఏప్రిల్ 1 : ఊర్కొండపేట పబ్బతి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం రాత్రి వివాహిత మహిళపై జరి గిన గ్యాంగ్‌రేప్ కలకలం రేపిన నేప థ్యంలో మంగళవారం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆల యానికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆలయ ప్రాంగణంలో ఇలాంటి ఘటనలు జరగడం ఎంతో బాధాకరమన్నారు. నిందితులపై ఉపేక్షించేది లేదని, వారికి కఠిన శిక్ష పడేలాగ చర్యలు తీసుకుం టామన్నారు. ఆలయ ప్రాంగణం చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, అంతేకాకుండా ప్రహరీ ఏర్పాటు చేయించి నిఘా కట్టుదిట్టం చేయిస్తామని తెలిపారు.

కఠినంగా శిక్షించాలి

కొల్లా పూర్, ఏప్రిల్, 1 : ఊర్కొండ పేటలో వివాహితపై జరి గిన లైంగిక దాడిని బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ తర పున ఖండిస్తున్నట్లు బీఆర్‌ఎస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్య క్షుడు కుమార్‌మాదిగ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో బీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. లైంగికదాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో క్రైం రేట్ పెరి గిపో యిందన్నారు. నిందితులకు కఠిన శిక్ష పడేవిధంగా చూడాలన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు కుమార్

కామాంధులను కఠినంగా శిక్షించాలి

కోడేరు, ఏప్రిల్ 1 : జిల్లాలోని ఊర్కొండ పేట అభయ ఆంజ నేయస్వామి ఆలయ ప్రాంతంలో మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని సీపీఎం మండల కార్యదర్శి నర్సింహా డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. సభ్యసమాజం తలదించుకు నేలా ప్రవర్తించిన కామాంధులకు తగు విధంగా శిక్షలు విధించి మరొకరు ఇలాంటి అఘా యిత్యాలకు పాల్పడకుండా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

పెంట్లవెల్లి, ఏప్రిల్ 1 : ఊర్కొండ పేట ఆంజనేయస్వామి ఆలయంలో మహిళపై హత్యాచారానికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని జిల్లా సీపీఎం నాయకులు ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. పవిత్రమైన ఆలయంలో దైవదర్శనానికి వెళ్లిన వివాహిత మహిళపై హత్యాచారం చేసి, సభ్యసమాజం సిగ్గుపడేలా చిత్ర హింసలకు గురిచేసి దుండ గులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మరోమారు ఇలాంటి దుర్మార్గమైన ఘటనలు కాకుండా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కురుమయ్య, తిమ్మస్వామి, గోవిందమ్మ, రాము, అబ్దుల్లా, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీని రద్దుచేయాలి

ఊర్కొండ, ఏప్రిల్ 1 : పవిత్రమైన పుణ్య క్షేత్రంలో మహిళలకు భద్రత లేకుండా పోవడాన్ని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు శివయ్య గౌడ్‌తీవ్ర ఖండిస్తున్నామన్నారు. మంగళవారం ఆంజనేయస్వామిని దర్శించుకొని మాట్లాడుతూ.. హిందూఆలయాల్లో వద్ద ఇలాంటి ఘటనలు జరుగడం చాలా బాధాకరమన్నారు. కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి సుధాకర్ రెడ్డి, దుర్గాప్రసాద్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

చారకొండ, ఏప్రిల్ 1 : ఊర్కొండ పేటలో మహిళ భక్తురాలిపై గ్యాంగ్ రేప్ చేసిన దుండగులను చట్టప్రకారంగా కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా నేత శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన మైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఏసారపు అశో క్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడిని పరామర్శించిన బీఆర్‌ఎస్ శ్రేణులు

అచ్చం పేట టౌన్, ఏప్రిల్ 1 : బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు ఆదేశాల మేరకు అచ్చంపేట సాయినగర్‌లో నివాసముంటున్న జక్కల సైదులు యాదవ్‌ను బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్లనర్సింహ గౌడ్ మంగళవారం పరామర్శించారు. మూడు రోజుల క్రితం ప్రమాదవశాత్తు ఇంటిపై నుంచి కింద పడి కోమాలోకి వెళ్లాడు. కాగా యెన్నం దవాఖానలో అతడికి చికిత్స అందిస్తున్నారని తెలిపారు.

నిరుద్యోగ యువతనుంచి దరఖాస్తులు

అమ్రా బాద్, ఏప్రిల్ 1 : రాజీవ్ యువవికాస కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగ యువత నుంచి దర ఖాస్తులను స్వీకరించనున్నట్లు పదర మండల ఎంపీడీవో వెంకటయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పదర మండలంలోని అర్హులైన అన్నివర్గాల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు రూ.50వేల నుంచి 4ల క్షల వరకు గల యూనిట్లకు సంబంధించి మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 5వ తేదీ చివరి రోజు అని ఐటీడీఏ కార్యాలయ మేనేజర్ జాఫర్‌హుస్సేన్ తెలిపారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండండి

ఉప్పునుంతల, ఏప్రిల్ 1 : యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత గేమింగ్ ప్లాట్‌ఫార్మ్స్, ఐపీఎల్ బెట్టింగ్‌లకు పూర్తిగా దూరంగా ఉండాలని ఎస్సై వెంకట్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. యువత ఈ అక్రమ గేమింగ్, బెట్టింగ్ యాప్స్‌కు బానిసలుగా మారి ఆర్థికంగా నష్ట పోవడంతో పాటు చివరకు ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

విజేతలకు బహుమతుల అందజేత

లింగాల, ఏప్రిల్ 1 : మండలంలో అంబట్‌పల్లిలో ఉగాది సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. మొత్తం 10 జట్లు పాల్గొన్నట్లు నిర్వా హకులు తెలిపారు. సాయికిరణ్ జట్టుకు మొదటిబహుమతి సాధించగా, శివరామ్ జట్టుకు రెండో బహుమతిని కైవసం చేసుకున్నారు. దాతలు ఆర్మీజవా న్లు రాజు, రమేశ్ సహకారంతో బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో శివా రెడ్డి వెంకటేశ్, మహేశ్ పాల్గొన్నారు.

రైతుభరోసా విడుదల చేయాలి

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 1 : మార్చి 31లోపు అందరికీ రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో పడతాయని చెప్పింది కానీ ఆచరణలో మాత్రం డబ్బులు రైతుల ఖాతాల్లో పడటం లేదని బీఆర్‌ఎస్ మండల అధ్య క్షుడు గణేశ్‌రావు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన మాటను నిలు పుకోవాలన్నారు.

మరికల్ గ్రామంలో క్రీడాపోటీలు

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 1 : మండలంలోని మరికల్ గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా మండల స్థాయి కబడ్డీ పోటీలను సోమవారం నిర్వ హించారు. గెలు పొందిన జట్లకు బీఆర్‌ఎస్ నాయకుడు కాకం రమేశ్ బహుమతులను అంద జేశారు.

చలివేంద్రం ప్రారంభం

కొల్లాపూర్, ఏప్రిల్ 1 : మండలంలోని సింగోటం గ్రామంలో మంగళవారం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఆ సంస్థ గౌరవ అధ్య క్షుడు బాల్ రెడ్డి అధ్య క్షుడు బాలకిష్టయ్యలు ప్రారం భించారు. కార్యక్రమాలల్లో భాస్కర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపనులు ప్రారంభం

తిమ్మాజిపేట, ఏప్రిల్ 1 : మండలకేంద్రానికి చెందిన రైతులు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్న రోడ్డు పనులను మంగళవారం ప్రారం భించారు. మండలకేంద్రం నుంచి తిరుమలగిరి శివారు వరకు రైతుల పొలాలకు రోడ్డు సౌ కర్యం కల్పించాలని చాలకాలంగా రైతుల కోరుతున్నారు. ఈ క్రమంలో గతంలో డీఆర్‌డీవో చిన్న ఓబులేషు ఈ రోడ్డును పరిశీలించి, ఈజీఎస్‌లో ఈ రోడ్డు పనులను చేపడుతామని హామీ ఇచ్చారు. మంగళవారం ఫార్మేషన్ పనులను చేపట్టారు. తిమ్మాజిపేట శివారు నుంచి ప నులను ప్రారంభించినట్లు ఈజీఎస్ క్షేత్రస హాయకులు శేఖర్ తెలిపారు

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

తిమ్మాజిపేట, ఏప్రిల్ 1 : మండలకేంద్రంలో పోలీస్‌స్టేషన్‌ను నాగర్‌కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ మంగళవారం రాత్రి అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో రికార్డులను పరి శీలించారు. స్టేషన్ పరిసరాలను పరి శీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశమ య్యారు. క్రైంరేట్ గురించి ఆరా తీశారు.సున్నితమైన విషయాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళ సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై నరేందర్‌రెడ్డి ఉన్నారు.

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి చేయూత

లింగాల, ఏప్రిల్ 1 : మండలకేంద్రానికి చెందిన సురేశ్ ఇటీవల మృతిచెందాడు. ఫొ టోఅండ్‌వీడియో గ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో తాలుకా అధ్య క్షుడు గిరి మృతుడి తల్లిదండ్రులకు రూ.6,800 అంద జేశారు. కార్యక్రమంలో సలేశ్వరం, భాస్కర్, ఆనంద్, గిరి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

లింగాల, ఏప్రిల్ 1 : మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల5న బాబు జగ్జీవన్ జయంతిని సందర్భంగా నిర్వహించే 'హలో మాదిగ చలో అచ్చంపేట' పోస్టర్‌ను ఆవిష్కరించారు. నియోజక వర్గం నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలు పునిచ్చారు.

పేకాట రాయుళ్లపై కేసు నమోదు.

కల్వకుర్తి, ఏప్రిల్ 1 :పట్టణంలోని నాగర్‌కర్నూల్ రోడ్డులో పేకాట ఆడుతున్న 7 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మాధవరెడ్డి చెప్పారు. ఖచ్చిత మైన సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం అఖిల్ అనే వ్యక్తి ఇంటిలో సోదాలు నిర్వహించి పేకాట ఆడుతున్న వారిని అదు పులోకి తీసుకున్నామని, వారి నుంచి రూ.67,700 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై చెప్పారు. అఖిల్,క్రాంతి, సత్యంయాదవ్, సంతుయాదవ్, వంశీకృష్ణ, బురాన్, ప్రశాంత్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరు పుతున్నట్లు ఎస్సై వివరించారు.

మహిళల రక్షణే షీటీమ్స్ ప్రధాన లక్ష్యం

నాగర్‌క ర్నూల్ రూరల్, ఏప్రిల్ 1 : మహిళలు, యువతులు, బాలికలు ఆక తాయిల వలన గానీ, మరే విధమైన వేధిం పుల వలన గాని ఇబ్బందులు ఎదు ర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని ఆదనపు ఎస్పీ రామేశ్వర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్, యాంటి ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పని చేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడవద్దని, ధైర్యంగా ముందు కొచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుం టామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాంగింగ్, ఈవ్‌టీజింగ్‌లకు గురైనా, మహిళలు పని ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా బాలికల పై ఎవ రైనా లైంగిక వేధింపులకు పాల్పడిన వెంటనే నిర్భయంగా షీటీం పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేస్తామని తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగా హన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరు గుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ మార్చి మాసంలో అందిన ఫిర్యాదులు 16 వచ్చినవి. అందులో కౌన్సిలింగ్ ద్వారా 9, ఎఫ్ఐఆర్ 4, పెట్టీ కేసులు 3 నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 16 అవగా హన కార్యక్రమాలు 3 నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటి ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పని చేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు మహిళలు అన్యా యానికి గురైనప్పుడు భయపడవద్దని ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుం టామన్నారు. కళాశాల పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్‌లకు గురైన, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధిం పులకు గురైనా, వెంటనే నిర్భయంగా షీటీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని తెలిపారు.

పోకిరీలపై చర్యలు తీసు కోవాలి


సీఐ కనకయ్యకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

తాడూరు, ఏప్రిల్ 1 : మండలంలోని భలా న్పల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా గ్రామానికి చెందిన కొంత మంది యువకులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ గ్రామంలో ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ గ్రామస్తులు మంగళవారం జిల్లా కేంద్రంలో సీఐ కనకయ్యకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని కొంతమంది యువకులు అసాంఘిక కార్యకలాపాలైన బీడీ, సిగ రెటు, మద్యం, మత్తుపానీయాలకు బానిసలుగా మారి గ్రామంలో అల్లర్లకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రధానంగా మరికొంతమంది యువకులు గంజాయికి అలవాటు పడి ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడంతో మహిళలకు రక్షణ కరు వైదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కావున పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న యువకులపై చట్టపర మైన చర్యలు తీసు కోవాలని కోరారు. అదేవిధంగా గ్రామానికి గంజాయి సరఫరా అవుతుందన్న అనుమానం గ్రామస్తులు వ్యక్తం చేయడంతో సానుకూలంగా స్పందించిన సీఐ కనకయ్య అలాంటి వారి పట్ల శాఖ పర మైన నిఘా ఏర్పాటు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అర్జెంటుగా కావలెను

★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748